359)ముఖారి

ప॥ ఎవ్వరికి యెవ్వ రయ్యేరు యిందరికి నీవే దిక్కు। అవ్వలనివ్వల నీవనాథనాథుడవు॥

చ॥ కాయకము లందరును గార్యవశపరులే। పాయనినీ వకారణబంధుడవు।
దాయగాండ్లెవ్వరినైనా దప్పించుకొనేవారే। బాయటమన్నా నీ వాపన్నశరణ్యుడవు॥

చ॥ అట్టె లోకమువారు అర్థకామపరులే। జట్టిగొని నీవైతే సర్వదాతవు।
పొట్టబొరుగుచుట్టాలు భోజనసహాయులే। నెట్టన నీవైతే మాకు నిర్వాహకుడవు॥

చ॥ అంతటా వారికివారు ఆత్మపోషకులే। రంతుల నీవైతే నానారక్షకుడవు।
సంతతము శ్రీవేంకటేశా మమ్ము నేలితివి। పంతమున నీవు భక్తపరిపాలకుడవు॥